# దేశాన్ని సంక్షోభంలోకి నెట్టివేసిన ప్రధాని



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 06 జూన్, 2026 | పేజీలు :08


## జాతీయ రహదారిపై పకడ్బందీ భద్రతా చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి పటాన్ చెరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను జిల్లాల కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పిశుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.రోడ్డు ని ర్మాణ పనులు వాటర్ లాగింగ్ పాయింట్లు, డైనేజ్ వ్యవస్థ , విద్యుత్ స్త ంభాల తరలింపు ,నీటి పైప్ లైన్ల ఫిట్టింగ్ ,పారిశుద్ధ్యనిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు అస్కారం ఉన్న బ్లాక్ స్పాట్ల వద్ద తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి మూసివేయాలని చెప్పారు. అవసరమైన చోట వాటర్ పైప్‌లైన్లను వెంటనే షిఫ్ట్ చేయడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులలకు సూచించారు. రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాలను తక్షణమే తరలించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. షిఫ్టింగ్ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు విస్తరణకు ప్రభావితమవుతున్న నివాస భవనాల యజమానులకు పరిహారం చెల్లించి తొలగింపు ప్రక్రియను త్వరతగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జాతీయ రహదారి పరిసర ప్రాం తాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారికి ఇరువైపుల ఎక్కడా చెత్తచెదారం పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం భధ్రత కు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెద్దపూర్ పట్నం డాబా ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించి కలెక్టర్ వర్షకాలం సమీపిస్తున్న దృష్ట్యా కల్వర్టు ముందుగానే శుభ్రపరచి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పిపరితోష్ ఫంకజ్ ,అదనపు కలెక్టర్ ఎస్పిచైతన్యరెడ్డి, డిఎస్పిలు ఆర్‌డబ్ల్యూ ఎస్ఎస్ ఈ రఘువీర్ , ఆర్అండ్‌బి అధికారులు జాతీయ రహదారులు డిఇఇ రామకృష్ణ, ఇఇ శ్రవణ్ ప్రకాశ్, జీ ఎం రమేష్, ఆర్ కెసిపిఎల్ కాంటాక్టర్ జయప్రకాష్, సంగారెడ్డి, ఇస్నాపూర్, మున్సిపల్ కమీషనర్లు డిఎస్పిలు ,ఆర్డి తహసీల్దార్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని రక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి

* మొక్కలు నాటడం జీవితంలో భాగస్వామ్యం కావాలి* రాష్ట్రంలో 4లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని..ప్రతి ఇంట్లో మొక్కలునాటాలి: బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్* ప్లాస్టిక్ వాడకంలో క్యాన్సర్ వేగంగా వ్యాప్తిస్తుంది:ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట:** పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని..మొక్కలు నాటడం కార్యక్రమంలో కాదని మన జీవితంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా మర్పడగ అర్బన్ ఆక్సిజన్ పార్కులో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షించేందుకు చెట్లు విలువ తెలుసా అనే పోస్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణలో హుస్నాబాద్ మున్సిపాల్టీ, సూర్యపేటతో కలసి అవార్డు తీసుకుందన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో నివసించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండ ముఖ్యమంత్రి ఈవి పాలసీ తీసుకొచ్చినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా సున్నా టాక్స్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలు నాటేందుకు అన్ని గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటి వేసినట్లు తెలిపారు. ప్రజలు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. రాష్ట్రంలో 4లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని..ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలన్నారు. ఎక్కడ ప్రభుత్వ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం గీతకార్మికుల కోసం కాటమయ్య రక్షణ కవచాలు ఇచ్చేటప్పుడు తాటి,ఈత చెట్లు నాటిస్తుందన్నారు. గత సంవత్సరం అటెండర్ నుండి మొదలు జిల్లా కలెక్టర్ వరకు ఒకే రోజు మొక్కలు నాటాలన్నారు. పర్యావరణను కాపాడేందుకు ప్రకృతినిరక్షించేందుకు మనం పనిచేయాలని, ఇందుకోసం ప్రతిజ్ఞ చేయటంతో పాటు పాటించాలన్నారు. గ్రామాల్లో మొక్కలు నాటడాన్ని ఒక కాంపిటిషన్ క్రియేట్ చేయాలని, మంచిగా మొక్కలు నాటిన గ్రామాల్లో సర్పంచ్‌లను అభినందించాలని సూచించా

తరువాయి 2లో....

## కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు వరం





### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి/దేవరుప్పుల:**కళ్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు వరం లాంటిదని పాలకుర్తి ఎంఎల్‌ఏ మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు మొత్తం రూ.25లక్షల 02వేల 900 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి, ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఎంఎల్‌ఏ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్‌లు గారె సహేంద్ర బిక్షపతి, కందికట్ల స్వప్న సంతోష్, రాయిని యాకన్న, చెవ్వ హేమలత కాశినాథం, తీగల సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

### రైతులు డిసిసి బ్యాంక్‌లను ఉపయోగించుకోవాలి

రైతులుడిసిసిబ్యాంక్‌లను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన డిసిసి బ్యాంకును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు సాధించారన్నారు. బ్యాంక్ సిఇఒ వజీర్ సుల్తాన్, మేనేజర్ గణేష్, కాంగ్రెస్ మండల అద్యక్షుడు శ్రీరామ్, పిఎసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, నాయకులు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం




తరువాయి 7లో....

### వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**క్రీడల్లో గెలుపు, ఓటములు సహజంగా తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్టిక్ 11 వ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలను వారు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ, గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని ఓటమి చెందితే కుంగిపోరాదని అన్నారు. ఉత్తమ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని తెలిపారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఐడిఓసి కార్యాలయంలో కలిసి మొక్కను అందజేశారు. భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సంధాని జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందిస్తున్న వెంకన్నను భూపాలపల్లి జిల్లాకు నియమించారు. ములుగు జిల్లాన నుండి బదిలీపై వచ్చిన ఎంవిఐ శ్రీనివాస్ కూడా జిల్లా కలెక్టర్ కు మొక్కను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలం అక్కినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీ గ్రామం లోని దొడ్డా భాస్కర్ రావు కుమార్తె జోష్ణవి కి ఓనిలు కుమారుడు మణి చందర్ పంచకట్టు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు శుక్రవారం వేడుకకు విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బడిశా నాగరమేష్ ఆ ఇద్దరి చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి రూప భద్రయ్య, మునిగేల సాంబుల్, సుదర్శన్, పండ శ్రీను, పుల్లారావు, మండల నాయకులు మంచాల నాగేంద్ర, రమేష్, సంతోష్, బన్ను, బాడిశ నవీన్, మునిగేల మహేష్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి బలైన వృద్ధురాలు



**ప్రజాపక్షం/గూడూరు;** గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీలో చోటుచేసుకున్న ఓ విషాదకర ఘటన స్థానికులను కలచివేసింది.కాలనీకి చెందిన వృద్ధురాలు ఆలకుంట్ల చిలకమ్మ గత కొన్ని రోజులగా ఇంటి బయట ఎండలోనే ఉండిపోవడంతో ఆమే ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ దృష్టికి తీసుకెళ్లారు.సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ అక్కడికి చేరుకుని తీవ్ర అస్వస్థతతో బయట పడిఉన్న చిలకమ్మను ఇంట్లోకి తరలించారు. ఆమె పరిస్థితి అత్యంత విషయంగా ఉండటంతో కొద్ది సేపటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈసందర్భంగా సర్పంచ్ సునీత చిలకమ్మ కుమారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిస్థితిని వివరించారు.వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని వారి ఆరోగ్యం , సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధచూపాలని ఆమె సూచించారు.ఈఘటన సమయంలో ఉపసర్పంచ్ చంటి స్వామి కాంగ్రెస్ నాయకలు బీరం శ్రీపాల్‌రెడ్డి సూర శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతిని రక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి

(మొదటి పేజీ తరువాయి)

### ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వేగంగా వ్యాపిస్తుంది: ఎంపి రఘునందన్‌రావు

పర్యావరణ దెబ్బతినటంతో రానురాను ఆక్సిజన సిలిండర్లు బ్యాగుల్లో పెట్టుకొని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు.ప్లాస్టిక్ వాడకం మూలంగా క్యాన్సర్ వేగంగా వ్యాప్తిసుందని, ముఖ్యంగా మహిళల్లో బ్రెస్టు క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాపిస్తుందన్నారు. ప్లాస్టిక్ నిషేధం ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకరావలాన్నారు. మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు వెళ్లే జాతీయ రహదారిపై ఈసంవత్సరం లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా భూంపల్లిఅక్బర్‌పేట క్రాస్ రోడ్డు నుండి సిద్దిపేట జాతీయ రహాదారి ఇరువైపుల 20వేల మొక్కలను ఈనెలలో నాటేందుకు జిల్లా అధికార యంత్రం ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### పర్యావరణ సమతల్యం దెబ్బతినకుండా 33శాతం పచ్చదనం పునరుద్ధరించాలి: కలెక్టర్

పంచభూతాలు పర్యావరణంతో ముడిపడి ఉన్నాయని ..పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండ 33శాతం పచ్చదనాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. గత సంవత్సరం 22లక్షల మొక్కలు వనమహోత్సవం కార్యక్రమం ద్వార నాటి సంరక్షించినట్లు తెలిపారు. ఈసంవత్సరం 17లక్షల మొక్కలు జిల్లా వ్యాప్తంగా నాటేందుకు నర్సరీలు మొక్కలను వృద్ధి చేసినట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యంగా ఉంటేనే జీవకోటి బతుకుందన్నారు. ఆవు ఆధారిత వ్యవసాయం చేయాలని సూచించారు. పర్యావరణంపై తెంలగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మొక్కల పెంపకంపై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ రశ్మీ పేరుమాల్, జిల్లా ఆట విశాఖ అధికారి సంధ్యరాణి. అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, అదనపు డిసిపి సుభాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం. సర్పంచ్ బాలరాజు పొల్యుషన్ కంట్రోల్ బోర్డు అధికారి , జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బడిబాటతో విద్యా చైతన్యం..

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా ప్రభుత్వ పాఠశాలలు

* ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ వి.గోపినాథ్



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పాటీమీది గూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ వి గోపినాథ్ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు యూనిఫారాలు మధ్యాహ్న భోజనం డిజిటల్ తరగతులు ఇంగ్లీష్ మీడియం బోధన వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ బడి అంటే నాణ్యమైన విద్యకు చిరునామా ఇంటికి సమీపంలోనే ఉత్తమ విద్య అందుబాటులో ఉంది. ప్రతి చిన్నారి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలటే ప్రభుత్వ పాఠవాలలపై విశ్వాసం పెంచుకోవాలని అని ఆయన అన్నారు. అలాగే బడి అంటే భయం కాదని భరోసా అని చదువు అంటే భారం కాదని భవిష్యత్తుకు వెలుగునిచ్చే సాధనమని వివరించారు.కార్యక్రమం సందర్భంగా పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఆ విద్యార్థి విద్యాబ్యాసానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఒక్క విద్యార్థి జీవితంలో విద్య ద్వారా మార్పు వస్తే ఆ కుటంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని ప్రతి చిన్నారి చదువుకోవడం సమాజ ప్రగతికి అవసరమని డాక్టర్ గోపినాథ్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

# గూడూరు మండలంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు;**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు మండలంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగామణ కల్పించేందుకు గూడూరు గ్రామం నుంచి మట్టెవాడ గ్రామం వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర 50 మోటార్ బైకులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో అధికారులు సిబ్బంది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గోని పర్యావరణ పరిరక్షణ అటవీ సంపద సంరక్షణకు సంబంధించిన నివాదాలు చేస్తూ ముందుకు సాగారు.అనంతరం శ్రీహనుమన్ తండా గ్రామ సర్పంచ్ అజ్మీర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు.ఈసందర్భంగా అటవీ శాఖ అధికారులు డీఆర్ఓ రావు మాట్లాడుతూ తెలంగాణ అటవీ చట్టం వన్యప్రాణి సంరక్షణ చట్టం వాల్టా (డబ్ల్యూఏ ఎల్‌టిఏ) చట్టం తదితర నిబంధనలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అడవుల పరిరక్షణ మొక్కల పెంపకం జీవ వైవిధ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పీ రమేష్ బుచ్చిబాబు ఎఫ్ఎస్ఓ నవీన్ యాకుబ్ సోమయ్య ఎఫ్‌బీఓలు రమేష్ శారద తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**పరిసరాల పరిశుభ్రత మన బాధ్యతని, నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని 7వ వార్డులో, గ్రామపంచాయతీ కార్మికులు, పారిశుద్ధ పనులను, నిర్వహిస్తుండగా, సర్పంచ్ రామకృష్ణ సందర్శించారు. వారు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి, వార్డులోని ప్రజలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామంలో ఎలాంటి సమస్యలు రాకుండా, పనులను చేపడతానని, ప్రజా సేవకుల సేవాలాందించి, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే నా బాధ్యత అని వారు తెలిపారు.

## ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అని అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తమ తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సృజన కుమారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ఓనిలా వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో అఖినపెల్లి మల్లారం ఎస్టీ కాలనీ గ్రామంలో దొడ్డ భాస్కర్ రావు కుమార్తె జోష్ణవి నూతన ఓనిలా పట్టు వస్త్రాలంకరణకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హాజరై చిన్నారి జోష్ణవిని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య రాజమళ్ళ సుకుమార్, మాజీ ఎంపిటిసి కొమురం కొమురం సారయ్య, బాలన్న బసరికాని నాగార్జున పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి యువకుడు మృతి

**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో వాడగూడెం మూలమలుపు వద్దా బైకు అదుపుతప్పి యువకుడు మృతి..సంఘటన వివరాలు మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి మీడియాకు తెలిపిన సమాచారం గురువారం రాత్రి 9.30గంటలకు కత్తిగూడెం ఇసుక ర్యాంపులో పని చేస్తున్న తిమ్మంపేట గ్రామ పంచాయతీ అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కోరేం అరుణ్ వయస్సు 23 సంవత్సరాలు తండ్రి నారాయణ ఇసుక ర్యాంపు లో పని అయిపోయినాక ఇంటికి తిరిగి వచ్చు క్రమంలో వాడగూడెం మూల మలుపు వద్దా బైకు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్ళాడంతో తలకు బైకు హ్యాండిల్ తగిలి బాలమైన గాయం అవ్వడంతో అధిక రక్త స్రవం జరిగింది రాత్రి కావడంతో ఎవ్వరు గమనించలేదు శుక్రవారం ఉదయం సమాచారం ఇవ్వగ మృతుడి తండ్రి కోరేం నారాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ టీవీఆర్ సూరి తెలిపారు.

**ప్రజలకు గమనిక**

ప్రజలు ప్రయాణం చేసేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అధిక వేగంతో వాహనాలు నడుపరాదు ప్రాణం అన్నిటికన్నా విలువైంది కాబట్టి ప్రజలందరూ రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పని సరిగా పాటించగలని ఎస్ఐ టీవీఆర్ సూరి మండల ప్రజలకు పోలీస్ శాఖ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము.

## ఎఇఒ శిల్పకు ఘనంగా వీడుకోలు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని సోడశపల్లి క్లస్టర్ రైతు వేదికలో ఎఇఒ గా విధులు నిర్వహించి బదిలీపై వెల్లుతున్న శిల్ప ను శుక్రవారం సోడశపల్లి రైతు వేదికలో సోడశపల్లి సర్పంచ్ వెన్నం రమాదేవి,ఆమే స్థానం లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మౌనిక కు కూ డా శాలువాతో సన్మానం చేశారు .ఈసంధర్భం గా కవిత మాట్లాడుతూ సోడశపల్లి క్లస్టర్ కు నూ త నంగా బదిలీపై వచ్చిన మౌనిక ను ఎర్రబెల్లి, మల్లికుదుర్ల,సోడశపల్లి,గుండ్లసాగర్ రైతులు తమసమస్యల పరిష్కారం కోసం ఈనెంబరును 6304015955 సంప్రందించాలని కోరారు. కార్యక్రమంలో ఎఒ కవిత,ఎఇఒ మౌనిక,రమ, సంపత్‌రెడ్డి,ఆనందం,వంగ ఐలయ్య ,పద్మ తదితరులు ఉన్నారు.

## ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్‌గా రైతు రాజు

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ గా పలివేల్పులకు చెందిన గ్యాధరబోయిన రాజు(రైతు రాజు)ప్రమాణస్వీకారం చేశారు.ఆదర్శరైతుగా చాలాకాలంగా శ్రమిస్తూ పలివేల్పుల ప్రజలకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తూ వ్యవసాయమే తనప్రాణంగా జీవిస్తున్న రాజును గుర్తించి వర్దన్నపేట ఎంఎల్‌వి కెఆర్ నాగరాజు డైరెక్టర్‌గా నియమించినట్లు రాజు తెలిపారు.ఈసంధర్భంగా రైతు రాజు మాట్లాడుతూ తనకు డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా వ్యవసాయ మార్కె ట్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీ కారం చేసిన రైతు రాజును వర్దన్నపేట ఎంఎల్‌వి కెఆర్ నాగరాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**ప్రజాపక్షం/వేలేరు :** పర్యావరణ పరిరక్షణ మనఅందరి బాధ్యత అని పర్యావరణాన్ని రక్షించి మానవ సమాజ అభివృద్ధికి కృషిచేద్దామని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు .శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ప్లాస్టిక్ అనర్దాలపై రోజు రోజుకు పెరుగుతన్న వ్యర్దాలతో గాలీ, నీరు, వాయుకాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.మానవ మనుగడ సవ్యంగా జరుగాలంటే ప్రతీఒక్కరూ బాధ్యతగా మొక్కలను నా టి పరిరక్షించాల్సిన బాధ్యత మనఅందరిపై ఉం దని పర్యావరణాన్ని కాపాడితే అదిమనలను కాపాడుతోందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కో దూరి శ్రీకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సమాజ అభ్యున్నతికి కృషి చేస్తాం

### రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గంలోకి ములుగు జిల్లాకు ప్రాధాన్యత కల్పిస్తూ సిద్ధంశెట్టి వైకుంఠం ని ప్రత్యేక ఆహ్వానితులుగా సిద్ధంశెట్టి శ్రీనివాసరావు ని రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా సిద్ధంశెట్టి లక్ష్మణరావు ని రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ గురువారం ఖైరతాబాద్ చింతలబస్తి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు ఇట్టి విషయంపై మంగపేట మండల ఆర్యవైశ్య మహాసభ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగపేట మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సిద్ధంశెట్టి కనకారావు ప్రధాన కార్యదర్శి ఆనంతుల రవి మండల కోశాధికారి సింగిరి కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, ములుగు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మూడు కీలక పదవులు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ నియామకాల ద్వారా జిల్లాలో ఆర్యవైశ్య సమాజానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు సంఘం అభివృద్ధికి బలమైన నాయకత్వం అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం పరిచారు. రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి, లక్ష్మ ణ రావు మాట్లాడుతూ, ములుగు జిల్లాకు ఈ అవకాశాలు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావాది లక్ష్మి నారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు నూతనంగా నియమితులైన నాయకులం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్య వైశ్య సమాజ అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

## సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి .భావాని

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మేన్ ,జిల్లా ప్రదాన న్యాయమూర్తి శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా న్యాయస్థాన సముదాయం సంగారెడ్డి నందు మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జి .భావాని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్5వ తేది న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ఈ రోజున కొన్ని చర్యలు చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు హరిత హారం లక్ష్య సాదనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని భవిష్యత్ తరాలకు శుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె. జయంతి, డిమాదవి, ఎంసతీష్ కుమార్, ఆర్ లేఖ, బి.సౌజన్య, డివిఆర్ తేజో కార్తిక్, బి.దీప్తి, సాల్మఫాతిమా, కె. ధనలక్ష్మి , టి దుర్గారాణి, అమీష్ జాజియాన్ , డి అశోక్ ,అద్వకేట్లు, కోర్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి

### పటన్‌చెరు నియోజవర్గ శాసన సభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు లో ఓల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండ నూతన సభ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిదిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ పరిదిలోని విద్యుత్ శాఖ అదికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ తో పాటు నాగులపల్లి, నందిగామ, క్యాసారం, పరిధిలో ఇటీవల పెద్ద ఎత్తున నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. లో ఓల్టేజ్ సమస్య ఉత్పన్నతం కాకుండా పిటీఆర్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతనంగా కర్దనూరు, వెలిమల తాండ, నాగులపల్లి, డబుల్ బెడ్‌రూం సముదాయం, పాశమైలారం, ప రిధిలోని ఔట్ డోర్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు కోసం త్వరలో రెవెన్యూ అదికారులతో చర్చించి స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ముత్తంగి పరిదిలో ఇండోర్, కొల్లూరు పరిదిలో 130 కోట్ల రూపాయలతో 132 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటునకు ప్రభుత్వం పరిపాలన అనుమతులతో పాటు స్థలం సైతం కేటాయించడం జరిగిందని పను లు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ ఉన్నతాధికారులకు ఎ మ్మెల్యే సూచించారు. లకడారం పరిధిలో నిర్మిస్తున్న నూతన సబ్ స్టేషన్ పనులు తుది దశకు వరకు చేరుకున్నాయని త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు అదికారులు ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సమావేశంలో డిఈ నెహ్రూ, ఏడిఈ తులసీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పకృతి ప్రాణం లాంటిది కేయు ప్రిన్సిపల్ కె భిక్షాలు



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భంగా కాకతీయవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే భిక్షాలు శుక్రవారం మొక్కలు నాటారు.అనంతరం ఆయన మట్లాడుతూ నేటిసమాజంలో కాలుష్య నివారణకు ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని నేటిమొక్కలే రేపటివృక్షాలుగా మారి ప్రకృతికి ఉపయోగపడుతాయని అన్నారు.మొక్కలు నాటే కార్యక్రమంలో సూపరింటెండెంట్ వీరునాయక్,అధ్యాపకులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## కెటిపిపిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ప్రజాపక్షం/గణపురం :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా జరిగిన ఈ కార్యక్రమంలో కెటిపిపి సిఈ శ్రీ ప్రకాష్ ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి భావి తరాలకు స్వచ్ఛమైన గాలి అందించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడుకోవడం కూడా అత్యంత అవసరమని అన్నారు. కెటిపిపి పరిసరాలను హరితమయంగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెటిపిపి అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ కుమారుడి మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సిద్ది నర్సమ్మ, మల్లయ్యల కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, నల్లగోని బాలకిషన్ గౌడ్, చిలుముల సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దత్తరపు నరేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి గార్లపాటి మహిపాల్ రెడ్డి, బసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని కనకయ్య, వెంకటయ్య, బొట్టు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మ నర్సయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపి అధ్యక్షులు సొద రమేష్, జిల్లా నాయకులు పిట్టల సత్యం, జ్యోతి, శ్రీలత, నీలిమ, శివకృష్ణ, పూర్ణచందర్, వెంకటేష్, రాములు, హరీష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల్లో అక్రమ దోపిడీని అరికట్టాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమ దోపిడీని అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూరతోట రాకేష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.క్వారీ నిర్వాహకులు ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా లోడింగ్ చార్జీల పేరిట చేస్తున్న అక్రమ వసూళ్లకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని ఒక్కో లారీకి లోడింగక్షచేసే క్రమంలో వివిధ రకాల చార్జీల పేరిట మొత్తంగా 25 వందలు వసూలు చేస్తున్నారని దీంతో లారీ యజమానులు, డ్రైవర్లకు అధిక భారం డుతోందని ఆవేదన వ్యకతం చేసారు. ప్రస్తుత పరిస్థితు ల్లో పెరిగిన డీజిల్,వివిధ రకాల ఖర్చులతో అనేక ఇబ్బందుల ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు అక్రమ వసూళ్లపై విచారణ జరిపి అక్రమ వసూళ్లను నియంత్రించి తమకు న్యాయం చేయాలని డిమాండ చేసారు లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలో భార్గవి గార్డెన్‌లో జరిగిన కడవెండి గ్రామానికి చెందిన మహ్మద్ షఫి కుమారుని వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశం, సుందర్, హనుమంతు, మహేష్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగాల బాబుకు నల్గొండ రమేష్ పరామర్శ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని 13వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇనుగాల బాబు భార్య గురువారం రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్ధ నవీన్ తండ్రి మర్ధ కొమురయ్య గౌడ్ ఇటివల మృతిచెందాడరు. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు,పార్టీముఖ్యనాయకులు పాల్గొన్నా రు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో కూనూర్ విద్యార్థులు ముగ్గురి విజయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కూనూరు పాఠశాల విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో 3 స్థానాలు కైవసం చేసుకుని మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు విజేతలైన నీలు, అమూల్య, యెనోపాల్‌లకు అభినందనలు తెలుపడం జరిగింది. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మొక్కలను నాటడమే వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యేకొండేటి శ్రీధర్‌లు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరంగల్ జిల్లాలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కన్నతల్లిని గౌరవిస్తూ ప్రకృతిని కాపాడుకోవాలనే ఉన్నత ఆశయంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం దేశవ్యాప్తగా విప్లవాత్మక మార్పులు తెస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా నాయకులు ఎరుకుల రఘునాథ్ రెడ్డి, మాదాసు రాజు, మందాటి మహేందర్, గుర్రపు సత్యనారాయణ, వంచనగిరి రాజ్ కుమార్, మండల నాయకులు అల్లి అజయ్, మామిడాల సతీష్, కందుకూరి శ్రీనివాస్, ప్రభాకర్, రాము, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి : ఎఫ్ఆర్ఓ నరేష్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి అవసరమని ఎఫ్ఆర్ఓ నరేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేటలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నరేష్‌ను లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ శాలువాతో, మెమోంటోతో సన్మానించారు. ఈసందర్భంగా ఎఫ్ఆర్ఓ నరేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నేటి సమాజం ముందున్న అత్యంత ముఖ్యమైన బాధ్యతలలో ఒకటని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అడవుల తగ్గుదల వంటి సమస్యలు మానవాళి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయనిఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రకృతిని కాపాడటం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన జీవన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ పద్మారావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రత

### సిసిఎఫ్ భీమ్లా నాయక్

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకాన్ని జీవిత విధానంగా మార్చుకోవాలని అటవీ శాఖ సిసిఎఫ్(ఐఎఫ్ఎస్) భీమ్లా నాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గడ్డం రజిత సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీమ్లా నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులకు ప్రధాన కారణం విచక్షణారహితంగా చెట్ల నరికవేతేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు మన పూర్వీకులు నెలకు మూడు వర్షాలు కురిసేవి అని చెప్పేవారని, అప్పట్లో విస్తారమైన అడవులు, పచ్చదనం ఉండడం వలన ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందేదని గుర్తు చేశారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడంతో వర్షపాతం క్షీణించి, ఉష్ణోగ్రతలు పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, తగిన వర్షపాతం, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఇళ్లు, చెరువుల కట్టలు, కుంట కట్టలు, గుట్టలు, బంజరు భూములు అనే తేడా లేకుండా అందుబాటులో ఉన్న ప్రతి ప్రదేశంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాల్సిన బాధ్యత సమాజంపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అటవీ శాఖ అధికారిణి బి కవిత(ఐఎఫ్ఎస్), డిఎఫ్క్ష నిఖిత భోగ, వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) సంధ్యారాణి, నర్సంపేట ఆర్‌డిఓ ఉమారాణి, నెక్కొండ తహసీల్దారు వేముల రాజ్ కుమార్, ఎఫ్ఆర్ఏ నరేష్, అటవీ శాఖ బీట్ అధికారి నవీన్, ప్రతిభా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఉన్నతాధికారులు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామీణ స్థాయిలో పర్యావరణ ప్రదక్షణపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను రేకెత్తించింది.

# ప్రతి రోజు స్టాక్ బోర్డుపై స్టాక్‌ల వివరాలు నమోదు

### జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

**ప్రజాపక్షం/ నర్సంపేట :** డీలర్లు ప్రతి రోజు స్టాక్ బోర్డుపై స్టాక్‌ల వివరాలను నమోదుచేయాలని వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని ఎరువుల, పురుగు మందులు, విత్తనాల డీలర్లకు డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నర్సంపేటవ్యవసాయ సహాయ సంచాలకులు బొమ్మెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతువేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల మాట్లాడుతూ డీలర్లు స్టాక్ బోర్డ్, రెగ్యులర్ గా అప్‌డేట్ చేయ్యాలని, వరి ఫైన్ రకాలను నమోదు చేయాలని, రైతులకి అందుబాటులో ఉండాలని సూచించారు. నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ డీలర్ల లైసెన్స్ డిస్ప్లే చేయాలని, విత్తన విక్రయం చేసేప్పుడు బిల్లు తప్పకుండా ఇవ్వాలి, బిల్లుపై పూర్తి వివరాలు తప్పక రాయాలి, రైతులు కోరిన విత్తన మాత్రమే ఇవ్వాలన్నారు. నర్సంపేట పట్టణ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతు డీలర్లు నాణ్యమైన విత్తన చట్టపరిధిలో రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, గోపాల్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, రజిత, శ్యామ్, డివిజన్‌లోని ఎరువుల,విత్తనాలు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/రాయపర్తి:**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి మండలాధ్యక్షుడు నూనె అనిల్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ సూచన మేరకు అమ్మ పేరు మీద ఒక్క మొక్క(ఏక్ ఫేడ్ మా కే నామ్) పేరుతో మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వడ్లకొండ రవి, మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, నాయకులు శివనేత్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డయాలసిస్ సెంటర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎంఓ డాక్టర్ సుధీర్ పాల్గొని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగామొక్కను నాటారు. అనంతరం ఏర్పాటచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, ప్రకృతిని కాపాడే బాధ్యతను తీసుకోవాలన్నారు. భూమిని కాపాడుకుందాం... పచ్చదనాన్ని పెంచుకుందాం అనే నినాదం చేసి మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డయాలసిస్ ఇంచార్జ్ ఓరుగంటి వినయ్, డయాలసిస్ కేంద్రం సిబ్బంది, హాస్పిటల్ నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామసభ



**ప్రజాపక్షం/నెక్కొండ:**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లను అధిక సంఖ్యలో నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడం, తడి పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, పరిశుభ్రమైన పరిసరాలను కాపాడడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చున్నారు. అలాగే వాహనాల వినియోగాన్ని తగ్గించి నడక, సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించాలని, విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగించి శక్తి పొదుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధిక, ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వార్డు సభ్యులు మహేశ్వరి ఉపస్వామి, స్వాతి అనిల్, బాబు రాజు, సతీష్, క్రాంతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ సభలో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.

## ఎఇఒగా బాధ్యతలు చేపట్టిన గుగులోతు వినయ్ కుమార్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఇటీవలే జరిగిన ఏఈవోల సాధారణ బదిలీలో భాగంగా బచ్చన్నపేట క్లస్టర్, మండలంలో ఎఇఒగా పనిచేసిన వినయ్ కుమార్ అబ్దుల్ నాగారం క్లస్టర్,ఎఇఒగా గుగులోతు వినయ్ కుమార్ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రైతు నమోదు ద్వారా ప్రభుత్వ పథకాలు అన్నింటికీ అర్హత పొందుతారన్నారు. అలాగే వానాకాలానికి సంబంధించి రైతులందరు సన్నద్ధం కావాలన్నారు. వరి పంటకి గాను ఏడు వెరైటీస్ అయిన ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, బిపిటి5204, ఇతర విత్తనాలు అనుకూలంగా ఉండి మంచి దిగుబడి ఇస్తాయన్నారు.

## దాచారంలో కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని దాచారం గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా దయ్యాల బుచ్చయ్య, అధ్యక్షులుగా ఏనుగుల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా మ్యాకల శ్రీను, ప్రధాన కార్యదర్శి పెద్దల స్వామి,కోశాధికారిగా ఏనుగుల అశోక్, కార్యదర్శిగా ఇరుమల్ల అంజయ్యతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.తమపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృజ్ఞతలు తెలియజేశారు.

## ఎనుముల కొండల్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

### రాష్ట్ర నాయకులు కావేరి వెంకట్ రెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కావేరి వెంకట్ రెడ్డి,మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి శాలువాలతో సత్కరిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ వాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న బర్డ్ వాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అటవీ శాఖ అధికారి జోజీ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జూన్ 6న ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు పోచారం డీబీసీలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో పాటు జిల్లా అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పోచారం జలాశయం, అభయారణ్యం పరిసర ప్రాంతాలు వలస నీటి పక్షులు, కొంగలు, ఐబిస్‌లు, బాతులతో ప్రసిద్ధి చెందిన పక్షి వీక్షణ కేంద్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని పక్షుల జీవన విధానం, పర్యావరణ సమతుల్యతలో సూచించారు. పక్షుల సంరక్షణకు చెట్లు నాటడం, నీటి వనరులను కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

## అంగన్‌వాడీలో అన్నప్రాసన అక్షరభ్యాసం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని నందగోపాలం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం విద్యాతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని అంగన్‌వాడీ టీచర్ జ్యోతి అన్నారు. నిజాంపేట మండలం నందగోకుల్ అంగన్‌వాడీ కేంద్రం లో శుక్రవారం అన్నప్రాసన అక్షర భ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పసిపిల్లలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, గర్భిణీలు పసిపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉడేపు జ్యోతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** జూన్ 5 తెలంగాణ ద్రోహి ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలంగాణ ప్రజలను ఆవమానించే విధంగా మాట్లాడిన తీరును నిరశిస్తు హుస్నాబాద్ జే ఏ సీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఆంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు పవన్ కళ్యాన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు . ఈ సందర్భంగా జే ఏ సీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రొజులుగా కేంద్ర నాయకుల నుండి నేటి పవన్ కళ్యాన్ వరకు తెలంగాణ ప్రజలను ఆవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాన్ తెలంగాణ ప్రజలు కోనసీమ కొబ్బరి చెట్లను చూస్తే ఆవి ఎండి పోయెంత నీచపు చూపును మాట్లాడిన నాయకుడు తెలంగాణలో ఆడుగు పెడితే తగు గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. సి పి ఐ జిల్లా సహయ కార్యదర్శి గడిపె మల్లెశ్ మాట్లాడుతూ ఆంధ్ర ద్రోహులు తెలంగాణ ప్రజలను కళాకారులను ఆగమం చేస్తు తెలంగాణ గుండే కాయ లాంటి కళాకారుడైన గద్దరు ను ఆవమానిస్తున్నారని ఆన్నారు. తెలంగాణ కోసం ఆనాడు నైజాంతో పోరాడి ఎంతో మంది ప్రాణలను త్యాగం చేసి సాదించుకున్న తెలంగాణ ను నేడు ఆంద్ర నాయకుడైన ద్రోహి పవన్ తెలంగాణను ఆవమానిస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికి తెలంగాణలో ఆంధ్ర నాయకుల పెట్టు బడులు పెట్టి పెత్తనం సాగిస్తున్నారని ఇక నుండి వారి ఆటలు సాగవని హెచ్చరించారు. కో కన్వీనర్ వీరన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ యాసను బాషను ఆంధ్ర నాయకులు ఎవ్వడైన ఆవమానిపస్తే సహించేది లేదని దీని కోసం పార్టీలకు ఆతీతంగా పోరాటం చేసేందుకు ఐఖ్యాం ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గాదెపాక రవిందర్, కె కోంరయ్య, ఇ లక్ష్మన్, ఎన్ సమ్మయ్య, జంపన్న, ప్రకాశ్, జగదీశ్ ఎల్లయ్య, విజయ గూడ పద్మ, ఆక్బర్, రాంచెంద్రారెడ్డి, రమేశ్, యాదగిరి తో పాటు జే ఏ సీ నాయకలు ప్రజలు పాల్గోన్నారు.

## వర్గల్ క్షేత్రంలో.... వేద విద్యాలయ ప్రవేశానికి పరీక్షలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి క్షేత్రానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ శారద స్మార్త వేద విద్యాలయ ప్రవేశానికి శుక్రవారం ప్రవేశ పరీక్షలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద గురువులు ఆచార్య అభిరాం శర్మ, వేద విద్యాలయ అధ్యక్షులు గుండేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షలు నిర్వహించి చక్కటి ప్రతిభ కనబరిచిన 22 మంది విద్యార్థులను ఎంపిక చేసి వేద విద్య అభ్యసనానికి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు దాచేపల్లి వెంకట కృష్ణారావు, వేద పాఠశాల కార్యదర్శి రేణికుంట శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రవణ నక్షత్ర మహోత్సవం సందర్భంగా వేద పండితుల మంత్రోశ్చరణలు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరగగా, విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. కాగా మొదటగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా వర్గల్ క్షేత్రానికి అనుబంధంగా శ్రీ శారదా స్మార్త వేద విద్యాలయాన్ని నెలకొల్పి రెండున్నర దశాబ్దాలుగా సమాజానికి వేద విద్యను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా వర్గల్ వేద విద్యాలయంలో విద్యనభ్యసించిన పలువురు ఉన్నత స్థాయిలో ఉన్నట్లు వివరించారు.

## పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత

### కలెక్టర్ ప్రతిమా సింగ్




**ప్రజాపక్షం/మెదక్ :** పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్య నియంత్రణ మండలి చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అనాన్నరు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపుపై ప్రత్యేక అవగాహన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, డీపీఆర్ఓ రామచంద్ర రాజు స్టాల్‌ను సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, జూట్, క్లాత్ బ్యాగుల వినియోగం వంటి ప్రత్యామ్నాయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మెదక్ కొత్త బస్ స్టాండ్ వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయాలపై ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ కుమార్ పాఠక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పేరుతో మొక్కలు నాటి సంరక్షించాలి

### మొక్కలు నాటిన ఎంపీ రఘునందన్ రావు



**ప్రజాపక్షం/మెదక్ :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన "ఏక్ పెడ్ మాకే నామ్ పే" కార్యక్రమంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు తమ తల్లి పురుతో ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యత కోసం త్వరలో మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు నాయిని ప్రసాద్, సర్పంచ్ శ్రీనివాస్, హారీష్ తదితర సీనియర్ నాయకులు, జిల్లా శాఖ పదాధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగిరం చేయాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ జేశారు. నాలుగు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయకుంటే రైతులతో కలిసి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం జగదేవ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వర్షానికి తడిసిన ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో పాలక పక్షం నిర్లక్ష్యం వహిస్తూ రైతులను అరి గోస పెడుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మిడియా సమావేశాలు నిర్వహించి 90 శాతం ధాన్యం కొనుగళ్లు పూర్తైనట్లుగా ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత రెండు నెలల నుండి కల్లాలలో వరి ధాన్యం కుప్పలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభత్వం మాత్రం అసత్య ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. నేటికి 40 శాతం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతుల పరిస్థితి ఆదోరకంగా మారిందన్నారు. వర్ష కాలం ప్రారంభమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం గన్ని సంచులు సమ కూర్చక పోవడంతో పాటు కేంద్రప్రభుత్వంపై నెట్టివేస్తూ పబ్బం గడుపుతుందన్నారు. ఇప్పటికైన ధాన్యం కొనుకోలులో వేగంపెంచి రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతుల కోసం బిఆర్ఎస్ ధర్నాలు, రస్తారోకోలు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ పట్టించుకున్న పపానపోలేదని ఆలాగే రైతుల పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రానున్న కాలంలో పుట్టగతులుండవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటీసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చెత్త పన్ను వసూలు చేస్తే ఊరుకునేది లేదు

### కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల ఆగ్రహం

### కమిషనర్ గణేష్ రెడ్డికి వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ పేరుతో ప్రజల నుండి పన్ను వసూలు చేస్తే ఎంత మాత్రం సహించేది లేదని పిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి నాయిని యాదగిరి, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త పన్ను సేకరణను నిరసిస్తూ వారు శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో జరిగిన చర్చలో తాము చెత్త సేకరణ పన్ను వసూలు చేయవద్దని స్పష్టంగా చెప్పి నట్లు తెలిపారు. అయినప్పటికీ కొందరు చెత్త వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. గజ్వేల్ లో ఇప్పటికే పలు సమస్యలు నెలకొనగా, చెత్త పన్ను సేకరణ పేరుతో కొత్త సమస్య సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని బిఆర్ఎస్ నేతలు పేర్కొంటుండగా, చెత్త సేకరణ పన్ను వసూలు చేయడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. జరిగిన అక్రమాలతో గజ్వేల్ మున్సిపల్ దివాళా తీసినట్లుగా ప్రజలు ఇప్పటికే గుర్తించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయిని సత్యలక్ష్మి, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, నక్కసంతోష రాములు గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో కూచన్‌పల్లి విద్యార్ధల ప్రతిభ

**ప్రజాపక్షం/మెదక్ :** జాతీయ స్థాయిలో నవంబర్ 2025లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో మెదక్ జిల్లా హావేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎంశ్రీ జడ్పీ హెచ్ఎస్ కూచన్‌పల్లి పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్డులు ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మదుమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షలో విద్యార్డులు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలాతాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనా విద్యార్థులకు సూచించారు. ఎన్ఎంఎంఎస్ లో ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా స్కాలర్‌షిప్ అందుతుందని ఆయన తెలిపారు. ఈ విజయం విద్యార్డుల కృషికి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# అవినీతి రహిత మున్సిపాలిటీయే మా ధ్యేయం

అక్రమాలకు పాల్పడిన అధికారు-
లపై చర్యలు తీసుకోవాలి
మున్సిపల్ పాలకవర్గం డిమాండ్



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటిని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని మున్సిపల్ కౌన్సిలర్లు అన్నారు. మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, కోఆప్షన్ సభ్యులు దేమె యాదగిరి, కాంగ్రెస్ నాయకులు సరాఫ్ యాదగిరి, దాకి స్వామి, పోచమ్మల గణేష్, ఎనిశెట్టి అశోక్‌లు విలేఖరుల సమావేశంలో మున్సిపాలిటీలో జరిగిన అవినీతిని బహిర్గతం చేశారు. గత పాలకవర్గం వెళ్లే సమయంలో 2.80కోట్లు 15వ ఫైనాన్స్ నిదులు జమ ఉంటే వాటిని అధికారులు నకిలీ బిల్లులతో డ్రా చేశారని అన్నారు. రామాయంపేట ప్రజలు కట్టే పన్నులను అక్రమంగా దోచుకుంటే ఊరుకొనే ప్రసక్తిలేదన్నారు. కమీషనర్, మేనేజర్, లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఎన్నికల ఖర్చుల్లో కూడా పూర్తిగా అవినీతి జరిగిందని, ఎన్నికల సంఘం ఇచ్చిన 15లక్షలతో పాటు జనరల్ ఫండ్ నుండి కూడా ఖర్చు చేశారన్నారు. అమోగ్ హోటల్ పేరుతో 6లక్షల బిల్లులు డ్రా చేశారన్నారు. మున్సిపాలిటిలో జరిగిన అవినీతి డబ్బులను రికవరీ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే విజిలెన్స్‌తో పాటు సిడిఎంఎకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అవినీతి జరిగిందని పాలకవర్గం చెబుతున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు అధికారులకు వత్తాసు పలుకడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల ప్రకాష్, మోబిన్, తౌంటవాలి యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓసి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట గ్రామానికి చెందిన గంగి సాయిలు కుమారుడైన గంగి వినయ్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం మంజూరైన 2 లక్షల రూపాయల ఎల్‌ఓసి చెక్కును శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దన్నారం అడివయ్యా, వెంకటరెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదుల్ హుస్సేన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గంగి గంగారాం పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోల్లు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ నగేష్

**ప్రజాపక్షం/రామాయంపేట:** జొన్నల కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్నల కొనుగోళ్లలో ప్రభుత్వ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జొన్న రైతుల ఖాతాల్లో చెల్లింపులు సక్రమంగా జమ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రజనికుమారి, గిర్దావర్ గౌస్, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయకార్మిక సంఘం

మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఈ నెల 7, 8వ తేదీలలో శివ్వంపేట మండలం దొంతి గ్రామ జీవన్‌దివ్య గార్డెన్‌లో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐయూ జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ కూలీలకు అనేక సమస్యలు ముందుకు వస్తున్నాయని, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం మర్చిపోయిందని గుర్తుచేశారు.జిల్లాలోని ప్రతీ గ్రామం నుంచి ఊలీ పనిచేసే వ్యవసాయ కూలీ కార్మికులు జిల్లా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా పెద్దమ్మతల్లికి బోనాలు

గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం
అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు శివసత్తుల పూనకాలు,
పోతరాజుల విన్యాసాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే గ్రామస్తులు అమ్మవారి ఆలయంలో ఓడి బియ్యం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పురోహితుడు రమేష్ శర్మ, నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం సమయంలో మహిళలు కొత్త కుండలను రంగురంగులతో అలంకరించి, వాటిలో పసుపు, కుంకుమ, వేప ఆకులు నైవేద్యంతో సిద్ధం చేసిన బోనాలను తలపై ఎత్తుకొని మంగళహారతులు, డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనం, సాక సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. గ్రామం చల్లగా చూడాలని, పంటలు బాగా పండాలని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలం

రాయిలాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద బిఆర్ఎస్ రాస్తారోకో...



**ప్రజాపక్షం/రామాయంపేట:** రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో రైతులు పండించిన దాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఆలస్యం చేస్తుండడంతో పద్మాదేవేందర్‌రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి కల్లాల్లో మిగిలిపోయిన దాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులతో కలిసి సిద్దిపేటరామాయంపేట రహదారిపై రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పూర్తిగ్గా అన్యాయం జరిగిందన్నారు. పండించిన దాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సుప్రభాతరావు, ఉమామహేశ్వర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7,8 తేదీలలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో జరగబోయే వ్యవసాయ కార్మిక సంఘం 9వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని మంచినీళ్ల టెంటు మెడికల్ బాక్సులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం నిజాంపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. మండల అధ్యక్షులుగా పంజా ఎల్లం కార్యదర్శిగా గుమ్ముల రామస్వామి సభ్యులుగా మన్నే నర్సింలు, మల్లేశం, మల్లవ్వ, నర్సమ్మ,రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు మల్లేశం రాజు మైబు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా దాన్యం కొనుగోల్లు జరుగాలి

కలెక్టర్ ప్రతిమాసింగ్



**ప్రజాపక్షం/రామాయంపేట/నార్సింగ్:** దాన్యం కొనుగోల్లు వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జనగణనను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత వేగంగా దాన్యం కొనుగోలు జరుగాలని, దాన్యం పూర్తయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు, వస్తువులు, హమాలీలను దాన్యం నిలువ ఉన్న కేంద్రాల్లో పనిచేయించాలన్నారు. మిల్లుల్లో అతి త్వరగా దాన్యం అన్లోడింగ్ జరుగాలన్నారు. జనగణన పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఎంసిఎస్, డిఏవో, ఆర్డీవో, తహశీల్దార్ గ్రేసిబాయితో పాటు తదితరులు ఉన్నారు.

## పెద్ద శకరంపేటలో ఆర్టీసీ కార్గో సేవలు పూనఃప్రారంభం



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట పట్టణంలో ఆర్టీసీ కార్గో సేవలు చాలా రోజుల విరామం అనంతరం శుక్రవారం తిరిగి పునఃప్రారంభమయ్యాయి. నారాయణఖేడ్ డిపో మేనేజర్ సుబ్రమణ్యం చేతుల మీదుగా కార్గో సేవలను తిరిగి ప్రారంభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు, స్థానిక పురోహితులు గుడి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన ఆర్టీసీ కార్గో సేవలు తిరిగి అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని ఏ ప్రాంతానికైనా పార్శిళ్లను ఒకే రోజులో వినియోగదారులకు చేరవేసే విధంగా కార్గో సేవలను మరింత వేగవంతం చేసి ప్రజలకు చేరువ చేయాలని కోరారు. ఆర్టీసీ కార్గో సేవల ద్వారా తక్కువ ఖర్చుతో సురక్షితంగా మరియు వేగంగా పార్శిళ్లను గమ్యస్థానాలకు చేరవేయవచ్చని అధికారులు తెలిపారు. సేవల పునఃప్రారంభంతో వ్యాపారులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు. కార్గో సేవలు తిరిగి ప్రారంభం కావడంతో స్థానికులు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీనివాస్, డీఎం రవీందర్, పెద్ద శంకరంపేట కార్గో ఏజెంట్ కండగట్ల రాజేష్, ప్రముఖ వేద పండితులు గుడి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి శ్రీమతి రాయరావు సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ బైపీసీ సీఈసీ గ్రూపులలో తెలుగు మీడియం మరి ఇంగ్లీష్ మీడియం లో అడ్మిషన్ ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థుల వద్దకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెళ్లి అడ్మిషన్ తీసుకోవాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని కావున కళాశాలలో అన్ని వసతులతో కూడినటువంటి డిజిటల్ క్లాసులు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జూన్ ఫస్ట్ నుంచి క్లాసులు విద్యార్థులు అం దరూ కళాశాలకు హాజరు కావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా జనార్ధనా చారి



**ప్రజాపక్షం/– కాటారం :** విశ్వకర్మ మహాసభ జిల్లా ఉపాధ్యక్షునిగా వంగల జనార్ధనా చారి నియమితులయ్యారు.శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు నేండ్లె సంతోష్ చారి ఉత్తర్వులు జారీ చేసినట్లు వంగల జనార్ధనా చారి తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర అధ్యక్షుడు నేండ్లె సంతోష్ చారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిశ్యత్తులో విశ్వకర్మ బంధువుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని కమిటీ సభ్యులతో కలిసి వారి సలహా సూచనల మేరకు విశ్వకర్మ సమాజ అభ్యున్నతికి, సంఘం బలోపేతానికి, హక్కుల సాధనకు కృషి చేయడతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక కార్రృమాలు చేపడతానని తెలిపారు.

## బొద్దుగొండలో ఘనంగా పెద్దమ్మ పండుగ

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బొద్దుగొండ గ్రామపంచాయతీ పరిధిలో పెద్దమ్మపండుగ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ బండి కృష్ణ ఆధ్వర్యంలో పెద్దమ్మ పండుగను బొద్దుగొండ గ్రామంలో ఆదివాసీల సంప్రదాయ పద్దతిలో పెద్దమ్మతల్లి పండుగ మూడు రోజులు అంగరంగ వైభవంగా జరిగింది. చివరి రోజు పెద్దమ్మతల్లికి సర్పంచ్ బండి కృష్ణి సీత సతీమణి కలిసి ప్రత్యేక పూజులు చేసి బోనాలు నైవేద్యాలు సమర్పించారు.వారి గ్రామస్థులు బోనాలు పెద్ద ఎత్తున సమర్పించారు.ఈసందర్భంగా సర్పంచ్ బండి కృష్ణి మాట్లాడుతూ బొద్దుగొండ గ్రామ ప్రజలకు ఆయు ఆరోగ్యాలతో పాటు పాడి పశువులు మరియు రైతులకు వర్షాలు కురవాలని మంచి పంటలు పండాలని వ్యాపారస్తులకు వ్యాపారం మంచిగా జరగాలని పెద్దమ్మత్లిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసం అపర్ణ దోర పటేళ్లు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సిబ్బంది పాల్గోన్నారు,

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు మండలంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గూడూరు గ్రామం నుంచి మట్టెవాడ గ్రామం వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర 50 మోటార్ బైకులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు సిబ్బంది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ అటవీ సంపద సంరక్షణకు సంబంధించిన నివాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం శ్రీహనుమన్ తండా గ్రామ సర్పంచ్ అజ్మీర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు డిఆర్ఓ రావు మాట్లాడుతూ తెలంగాణ అటవీ చట్టం వన్యప్రాణి సంరక్షణ చట్టం వాల్టా (డబ్ల్యుఎ ఎల్ టిఎ) చట్టం తదితర నిబంధనలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అడవుల పరిరక్షణ మొక్కల పెంపకం జీవ వైవిధ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీ రమేష్ బుచ్చిబాబు ఎఫ్ ఎస్ఓ నవీన్ యాకుబ్ సోమయ్య ఎఫ్‌బిఓలు రమేష్ శారద తదితరులు పాల్గొన్నారు.

## కర్దనూరులో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్దనూరు గ్రామంలో గల సిద్దార్థ కాలనీలో 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి కుమార్ ఇంజనీరింగ్ విభాగం డిఇ కృష్ణవేణి ఎఇ పైజన్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగీతం కొత్త ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సందర్శన

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డా.కె.లలితా దేవి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగీతం కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజు జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారిని డా.కె.లలితా దేవి సందర్శించి, పరశీలించారు. అనంతరం రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు రిజిస్టర్లు, వైద్య రికార్డులు,లేబర్ రూమ్, ప్రయోగశాల (ల్యాబ్) నిర్వహణ సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమావేశమై ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని తెలిపారు. సమయపాలనను కచ్చితంగా పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరూ సెలవుపై వెళ్లరాదని ఆదేశించారు. అలాగే విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను తన దృషికి తీసుకురావాలని సూచిస్తూ ప్రజలకు మెరుగైన, సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# మెదక్ ఫారెస్ట్‌ను టూరిస్ట్ హబ్‌గా రూపొందించాలి

మెదక్ జిల్లా వ్యాప్తంగా గ్రీన్ యాక్షన్ ప్లాన్‌కి పటిష్ట ప్రణాళిక

కలెక్టర్ ప్రతిమాసింగ్




**ప్రజాపక్షం/రామాయంపేట :** మెదక్ ఫారెస్ట్‌ను టూరిస్ట్ హబ్‌గా రూపొందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామ వనయోజన అటవీపార్కులో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమాసింగ్, పిసిసిఎఫ్ రత్నాకర్, డిఎఫ్ఒ జోజి, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావుతో పాటు పలువులు అధికారులు హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రతి భారతీయుడిని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం అన్నారు. మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద మొక్క నాటి సంరక్షించాలన్నారు. అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు. జిల్లాలో 24శాతం అటవీ సంపద ఉందన్నారు. పిసిసిఎఫ్ రత్నాకర్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి , అటవీ శాఖ సమన్వయంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యుల బృందంతో పాటు అటవీశాఖ రేంజర్ విద్యాసాగర్ అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన సర్పంచ్ జోగానాయక్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోవిందరావుపేట గ్రామంలోని బాలికల పాఠశాలలో సర్పంచ్ లావుడియా జోగానాయక్ పంచాయతీ కార్యదర్శి శరత్ ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్ పాలక వర్గం సభ్యులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ జోగానాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు భూతాపాన్ని తగ్గించి భూమాతను కాపాడేందుకు విస్తృతంగా హరిత కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రోగుల పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు అలాగే సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరత్ ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ పాలక వర్గ సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ సంరక్షణే భావితరాలకు రక్షణ

వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్

**ప్రజాపక్షం/హత్నూర :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ మాట్లాడుతూ మానవులు చేసే తప్పిదా వల్లనే ప్రకృతి నాశనమవుతుందని పర్యావరణ పర్యావరణ సంరక్షణ చేస్తేనే బావి తరాలకు మనుగడ ఉంటుందన్నారు. ఈ సారి ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నందున ఆరు తడి పంటలను ,స్వల్ప కాలిక రకాలు మాత్రమే విత్తుకోవాలన్నారు. పాలన అదికారి వినోద్ మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమం జరుగుతుందని కాబట్టి ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక వేళ రెండు చోట్ల ఓట్లు ఉంటే మీకు నచ్చిన ఒకే చోట ఒకే ఓటు ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేందర్ జిపిఓ వినోద్ వార్డు సభ్యులు మౌనిక గ్రామ ప్రజలు యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీర దృఢత్వానికి దోహదపడతాయని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. వరంగల్ ధర్మసాగర్ వరంగల్ ధర్మసాగర్ మండలం లో ఉనికి చర్ల లో 3 ఎకరాల్లో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, క్రీడాకారులు లక్ష్యాన్ని ఎంచుకొని తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. క్రీడల ద్వారా భవిష్యత్తులో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే బాస్కెట్ బాల్ క్రీడా పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సింగరేణి జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ అధికారి రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్, నరసింహా రెడ్డి, కౌన్సిలర్లు అప్పం కిషన్, ఎరుకల రేణుక, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మన్మద్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ

ప్రజాపక్షం / లోకేశ్వరం : మన్మద్ గ్రా మంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగ ంగా మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ బాయమెల్ల లలిత భోజన్న, ఆధ్వర్యంలో మొక్కలను నాటడం జరిగింది. అదే విధంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గీతా భవాని సాయి ప్రసాద్ మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారఖ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం / లోకేశ్వరం : లోకేశ్వరం మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారఖ్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.ఎమ్మార్వో సూర్యారావు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా 'ఇంపాక్ట్ ఇంటర్నేషనల్' సమావేశం

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని వాసవి వరల్డ్ స్కూల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్19 ప్రతినిధుల సమావేశం ఘనంగా జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులు శ్యాం రాథోడ్, జి.రవికుమార్, జి.రామ విచ్చేసి, యువత అభివృద్ధి మరియు సంస్థ ఆశయాలపై దిశానిర్దేశం చేశారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావు ఆశయ సాధకకోసం కట్టుబడి పనిచేస్తామని నూతన కార్యవర్గం స్పష్టం చేసింది. ఉమ్మడి జిల్లా ఇంపాక్ట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన వీడ్కోలు, సన్మానం

ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : మండల పరిషత్ కార్యాలయంలో మరియు వివిధ గ్రామాలలో పనిచేసిన అధికారులు ఇతర మండలాలకు బదిలీ కావడంతో వీరికి శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమానికి డిప్యూటీ సిఈఓ శంకర్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. సీనియర్ అసిస్టెంట్ రమణ, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏ.ఈ. రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి సునీల్, శ్రావణ్, స్వాతీ, ప్రవళిక, ఆకాష్, నాగేష్, ఏఈఓ శ్రీ వాణి, అటెండర్ రమణలకు శాలువాలు కప్పి సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఉద్యోగ వృత్తిలో బదిలీలు అనేది సాధారణంగా జరుగుతాయని ఇక్కడ వెళ్ళిన ప్రజల కొరకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని చేసే పనిలో వ్యత్యాసాలు లేకుండా అందరినీ కలుపుకొని ప్రజల అవసరాలకు తగ్గట్టు గ్రామాలలో పనిచేస్తే గుర్తింపు వస్తుందని అందరూ కలిసి ఒక టీంగా పని చేస్తే జిల్లా స్థాయిలో మండలానికి గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ రాణి, ఎంపిఒ గోవర్ధన్, ఏఓ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్




ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ యూ హాల్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ మాట్లాడుతూ నీరు, భూమి, గాలి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 32 సంవత్సరాల క్రితం నాటి జీఎం బాలకృష్ణ ప్రారంభించిన మొక్కల పెంపకం కార్యక్రమం నేడు సింగరేణి వ్యాప్తంగా నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందన్నారు. సింగరేణి పరిధిలో సుమారు 15 వేల హెక్టార్లలో ఐదున్నర కోట్లకు పైగా మొక్కలు నాటగా, శ్రీరాంపూర్ ఏరియాలోనే 22 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కల పెంపకం ఫలితంగానే గతంతో పోలిస్తే సింగరేణి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు ప్రకృతితో ప్రేరణ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని చాటిచెప్పేలా వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలపై ఉద్యోగుల అభిప్రాయాలను స్వీకరించగా, లా విభాగానికి చెందిన మల్లేష్, ఫైనాన్స్ విభాగానికి చెందిన రాణి రుద్రమ పర్యావరణ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు పాటల ద్వారా సందేశాన్ని అందించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎంలు అనిల్ కుమార్, రాజన్న, హరినారాయణ, ఆనంద్ కుమార్, ఏరియా ఇంజనీర్ రమణరావు, ఏజీఎం సుమలత, ఏరియా సర్వేయర్ నర్సింగారావు, డీవైపీఎం కిరణ్, సీనియర్ పీఓలు సురేందర్, ప్రశాంత్, మురళి, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, పిట్ సెక్రటరీ సందీప్ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి సామాజిక కర్తవ్యం

### మున్సిపల్ కమిషనర్ రాజలింగు




ప్రజాపక్షం / మందమర్రి : భూమిపై జీవజాతుల మనుగడకు ప్రకృతే మూలాధారమని, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి సామాజిక కర్తవ్యమని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో 100 మొక్కలను నాటారు. కమిషనర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, విచ్చలవిడిగా జరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం, అడవుల నరికివేత వంటి అంశాలు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని చెట్టుగా పెంచాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని ప్రేమిస్తే ప్రకృతి మనకు ఆరోగ్యం, ఆహారం, స్వచ్ఛమైన గాలి రూపంలో అనేక రెట్లు తిరిగి ఇస్తుందని తెలిపారు. భావితరాలకు సురక్షితమైన, పచ్చని భవిష్యత్తును అందించాలంటే నేటి నుంచే పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని కోరారు. మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, పచ్చదనం విస్తరణ ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు. పచ్చని మందమర్రి నిర్మాణానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, టీపీబీవోలు మనోజ్, సాయి నిఖిల్, రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపి కృష్ణ, సిస్టమ్ మేనేజర్ ఎ. శిరీష్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మండల అభివృద్ధి.. అధికారి రాజేశ్వర్




ప్రజాపక్షం / మందమర్రి : గ్రామాల్లో పచ్చదనం పెరిగితేనే స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని మందమర్రి మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పే లక్ష్యంతో చేపట్టిన స్వచ్ఛ గ్రామం — సురక్షిత జలవాయు పథకంలో భాగంగా మందమర్రి మండలంలోని సారంగపల్లి, శంకర్పల్లి గ్రామ పంచాయతీలలో విస్తృత స్థాయిలో మొక్కల నాటడం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. పెరుగుతున్న వాతావరణ మార్పులు, కాలుష్య సమస్యలను ఎదుర్కోవడంలో మొక్కలే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా పర్యావరణ పరిరక్షణతో కూడిన సమగ్ర అభివృద్ధి వైపు సాగాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను దత్తత తీసుకొని పెద్ద చెట్టుగా పెంచాలని కోరారు. గ్రామాలను హరితవనాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలను మరింత పరిశుభ్రంగా, పచ్చగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

### ఎస్ఐ జి. నరేష్



ప్రజాపక్షం / మందమర్రి : మద్యపానానికి బానిసై కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మందమర్రి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సండ్రోన్‌పల్లి గ్రామానికి చెందిన ఏదుల రాజ్‌కుమార్ (28) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిస కావడంతో కుటుంబంలో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన రాజ్‌కుమార్ గురువారం రాత్రి భోజనం చేసిన అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని ఓ వేప చెట్టుకు ఉరివేసుకుని రాజ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మందమర్రి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. మృతుడి తల్లి ఏదుల లస్మక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 124/26, సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై జి. నరేష్ తెలిపారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

### జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్



ప్రజాపక్షం / మందమర్రి : పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేకేఓసీ ప్రాజెక్ట్ ఆవరణలో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన తొలి మొక్కను నాటి మాట్లాడారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు నిజమైన అర్థం చేకూరుతుందని పేర్కొన్నారు. ఫారెస్ట్ డివిజనల్ అధికారి సర్వేశ్వర్ రావు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచే లక్ష్యంతో చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించడంలో దోహదపడతాయని అన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేకేఓసీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహించిన సామాహిక మొక్కల నాటకం ఆదర్శ ప్రాయమని కొనియాడారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్, అటవీ శాఖ అధికారులు, కేకేఓసీ ప్రాజెక్ట్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారిపై పేరుకుపోయిన చెత్త కుప్ప

### అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో రహదారిపై చెత్త పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధి మధ్యలోనే ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్త, ఎండిన ఆకులు పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. చెత్త కుప్పల వద్ద పశువులు తిరుగుతూ ఉండటంతో వ్యర్థాలు మరింతగా రోడ్డంతా వ్యాపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, పలు రోజులుగా చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ దోమలు, ఈగలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.